క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో చేరిక

నర్సంపేట : నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, క్లస్టర్ బాధ్యులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



నర్సంపేట : కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో నర్సంపేట పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, పట్టణ కమిటీ నాయకులు రంజిత్‌రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెండెం రామానంద్, పాలాయి శ్రీనివాస్, ఓర్సు తిరుపతి, మాదాసి రవి, మెరుగు సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన మహ్మద్ ఖాజాపాషా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. సోమవారం అదే గ్రామానికి చెందిన స్టేట్‌బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ బాధితుడికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ దౌడు బాబు, కర్ణకంటి రాంమూర్తి, మహ్మద్‌సోని, ముల్క సత్యనారాయణ, యాదగిరి, కుమారస్వామి, కిరణ్ పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ గ్రామానికి చెందిన కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థికసాయం చేశారు. ఆయన వడ్డెపల్లి నర్సింహరాములు, జల్లి మధు, బూడిద ముఖేష్, రహిమాన్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



నర్సంపేట: ద్వారకపేటలోని శ్రీవేణుగోపాల స్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. అర్చకులు ఆలయ ప్రాంగణంలో 14హోమ గుండాలు ఏర్పాటు చేసి కుటుంబ సమేతంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి -స్వప్న, నిమ్మ వాసుదేవరెడ్డి-కల్పనలు అన్నదానం చేశారు.

పర్వతాల మల్లికార్జున ఆలయంలో ప్రత్యేక పూజలు



సంగెం : మండలంలోని ఆశాలపల్లి, గవిచర్ల గ్రామాల సరిహద్దులోగల పర్వతాల మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పునరుద్ధరణ చేసి ఐదేళ్లు పూర్తైన సందర్భంగా ఒగ్గు పూజారులు పట్నం వేశారు. అనంతరం హనుమాన్ స్వాములకు, భక్తులకు మహాన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కూచన సమ్మయ్య, ఆశాలపల్లి సర్పంచ్ బొల్లె బోయిన కిశోర్‌యాదవ్, ఆలయ పూజారి శ్రీకాంత్ ఆచార్యులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామికి..



నల్లబెల్లి : గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని మండలంలోని నారక్కపేటలో సోమవారం వైభవంగా నిర్వహించారు. గౌడ సంఘం కుల పెద్దలు బిందెలతో గంగా జలాన్ని తీసుకవెళ్లి కంఠమహేశ్వరస్వామితో పాటు ఎల్లమ్మతల్లి, వనమైసమ్మ, పోతరాజు, గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుల పెద్దలు శ్రీపతి రాజకొరయ్య, తడుక పున్నంచందర్, చిర్ర నర్సయ్య, కత్తి సూరయ్య, రాజు, శ్రీపతి సుమన్, చిర్ర రమేష్, చిర్ర దశరథం, బొడిగె కృష్ణ, చిరంజీవి, బొడిగె సుమన్, యుగందర్, రాజు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: అంబేడ్కర్ సెంటర్ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న తుమ్మల సాంబయ్య



చెన్నారావుపేట :అమీనాబాద్‌లో..



ఖానాపురంలో ఐఎఫ్‌టీయు నాయకులు



నర్సంపేట: ఎంసీపీఐ(యు) కార్యాలయంలో..



నర్సంపేట: ఓంకార్ విగ్రహానికి నివాళి..



ఘనంగా కార్మికుల దినోత్సవం

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని (మే డే) జిల్లావ్యాప్తంగా కార్మికులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలు, కార్మిక సంఘాల కార్యాలయాల్లో జెండాలను ఎగురవేశారు. బీఆర్ఎస్, బీఆర్‌టీయూ, హమాలీ యూనియన్, సీపీఎం, సీపీఐ, ఎంసీపీఐ(యు), తదితర సంఘాల నాయకులు ర్యాలీలు నిర్వహించి జెండాలను ఆవిష్కరించారు.

\- సాక్షి నెట్‌వర్క్



గీసుకొండ: మద్దాపూర్ ఓంకార్ స్తూపం వద్ద..



నర్సంపేట : జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐఎఫ్‌టీయూ నాయకులు



దుగ్గొండిలో..



గీసుకొండలో..



గీసుకొండ: చంద్రయ్యపల్లిలో..



ఖానాపురం: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



రాయపర్తి: కొలన్‌పల్లిలో..



నెక్కొండ: ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ కార్యకర్తలు



చెన్నారావుపేట: పాపయ్యపేటలో..



నర్సంపేట రూరల్: లక్నేపల్లిలో..



నర్సంపేట: జెండా ఆవిష్కరిస్తున్న పంజాల రమేష్



సంగెం: మొండ్రాయిలో..



నెక్కొండ: కామ్రేడ్ లక్ష్మయ్య స్తూపం వద్ద నివాళి..



నల్లబెల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న కార్మికులు



సంగెం: మే డే వేడుకల్లో పాల్గొన్న నాయకులు



పర్వతగిరి: చింతనెక్కొండలో..

పార్టీకి కార్యకర్తలే పునాది

మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నెక్కొండ : రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబపాలనకు చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో ఆదివారం రాత్రి ఆ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. బీజేపీకి క్షేత్రస్థాయిలో కార్యకర్తలే పునాదులని, వారి కష్టాలతోనే నేడు కేంద్రంలో అధికారంలో ఉందన్నారు. రాష్ట్రంలోనూ అధికారంలోకి రావాలంటే కార్యకర్తలతోనే సాధ్యమవుతోందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు బీజేపీలో చేరగా, కండువా కప్పి పార్టీలోకి వారిని ఆయన ఆహ్వానించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు సింగారపు సురేష్, నర్సంపేట పట్టణ ఇన్‌చార్జీ వడ్డేపల్లి నర్సింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, మండల కార్యదర్శి .సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కక్కెర్ల అనిల్‌కుమార్, నాయకులు పులి ప్రసాద్, జమ్మల సుధాకర్, కాసు మల్లిఖార్జున్‌రెడ్డి, కక్కెర్ల నాగయ్య, పిట్టల సుదర్శన్, కాసాని యాకయ్య, యాదగిరి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి

కళ్లకు గంతలతో జేపీఎస్‌ల నిరసన



ఖానాపురం: కళ్లకు గంతలతో జేపీఎస్‌ల నిరసన



సంగెంలో..

ఖానాపురం : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జేపీఎస్‌లు కళ్లకు గంతలు కట్టి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేపీఎస్ యూనియన్ బాధ్యులు పోశాల యుగేందర్, సుధాకర్, కాసుల రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ వేచి ఉన్నామని, కానీ సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌లు అబేద, ఉష, బైరి సోని, వరుణ్, హుస్సేన్‌లు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిరసన

సంగెం : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఓపీఎస్‌లను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిరసన ప్రదర్శన చేపట్టారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జేపీఎస్‌లు, ఓపీఎస్‌లు సమ్మెలో భాగంగా కళ్లకు గంతలు, మోకాళ్లపై కూర్చుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడారు. ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి ఇస్మాయిల్‌తో పాటు వీఆర్‌ఏలు స్వామి, నరేందర్, ప్రవీణ్‌లు సంఘీభావం తెలియజేశారు.

కోతకు గురైన ఎల్గూర్ చెరువుకట్ట

- పొంచి ఉన్న ప్రమాదం
- గతంలో బుంగ పడిన చోటే కోత

సంగెం : మండలంలోనే అతిపెద్ద ఆయకట్టు కలిగిన ఎల్గూర్‌రంగంపేట చెరువు కట్టకు ప్రమాదం పొంచి ఉంది. మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఎల్గూర్‌రంగంపేట చెరువు ఏనుగుండ్ల సమీపంలోని మలుపు వద్ద కట్టకు బయటి వైపు కోతకు గురై భారీ బుంగ పడింది. సుమారు 10ఫీట్ల లోతుగా కట్ట కోతకు గురికావడంతో రైతులు, మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. కొద్దిపాటి వానకే కట్ట కోతకు గురైతే వచ్చే వానాకాలంలో పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, కోతకు గురైన చోటనే గతంలో బుంగపడిందని స్థానికులు చెబుతున్నారు. మిషన్ కాకతీయ చివరి విడతలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా చేపట్టిన పనుల వల్లనే ఇటీవల జాలు తూము షట్టర్ ధ్వంసమైందని, ఇప్పుడు కట్ట కోతకు గురైందని రైతులు అధికారులు, కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సకాలంలో స్పందించి కోతకు గురైన కట్టకు మరమ్మతులు చేపట్టి చెరువు వానాకాలంలో తెగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



కోతకు గురై బుంగ పడిన కట్ట

యువశక్తితోనే కాంగ్రెస్‌కు అధికారం

దుగ్గొండి : దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే యువతతోనే సాధ్యమవుతోందని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో యువజన కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రచారం చేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. యువకులంతా కష్టపడితేనే అధికారం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగే నర్సింగరావు, ఇంద్రదేవ్, బొమ్మినేని భరత్‌రెడ్డి, నరిగె ప్రవీణ్, రవివర్మ, పాదిల నరేష్, అమ్మ రోహిత్, కోరె రాజేష్, ఏకాంబరం పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం



చింతల లచ్చమ్మ

సంగెం : మండలంలోని చింతలపల్లికి చెందిన చింతల లచ్చమ్మ (60) ఏప్రిల్ 27న(గురువారం) ఎవరికి చెప్పకుండా ఇంట్లోంచి వెళ్లి పోయింది. లచ్చమ్మ కూతురు చనిపోగా మనవడు, మనమరాలు శివరాత్రి రవి, రవళిలను పెంచి పెద్ద చేసింది. రెండేళ్ల క్రితం రవళికి, నెల రోజుల క్రితం రవికి పెళ్లి చేసింది. అమ్మమ్మ ఇంట్లో లచ్చమ్మతో పాటుగా రవి తన భార్య రజితతో కలిసి ఉంటున్నారు. ఇటీవల రవితో లచ్చమ్మకు గొడవ జరిగింది. మనస్తాపం చెందిన లచ్చమ్మ ఇంట్లోంచి వెళ్లిపోయింది. మనవడు రవి ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భరత్ తెలిపారు. లచ్చమ్మ ఆచూకి ఎవరికైనా తెలిస్తే సంగెం పోలీస్‌స్టేషన్-8712685029, ఎస్సై-87126 85243 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

ధర్మారంలో చోరీ

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామంలో ఆదివారం రాత్రి తోట సుధ-కృష్ణ దంపతుల ఇంట్లో దొంగతనం జరిగింది. దంపతులిద్దరూ పసరుగొండ తమ కూతురు ఇంటికి వెళ్లగా ఎవరూ లేని సమయంలో వెనక వైపు తలుపులు, బీరువా పగులగొట్టి నాలుగు గ్రాముల బంగారు కమ్మలు చోరీ చేసినట్లు తెలుస్తోంది. సోమవారం ఎస్సై సందీప్‌కుమార్ సంఘటన స్థలాన్ని సందర్శించి చోరీ జరిగిన వివరాలు తెలుసుకున్నారు.

యాపలకుంటను కాపాడండి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నల్లబెల్లి : మండలంలోని యాపలకుంట చెరువును కాపాడాలని ఆయకట్టు రైతులు తహసీల్దార్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు సురేష్, గువ్వా వీరయ్య, లాలయ్య మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు మాముళ్లకు అలవాటుపడి అక్రమంగా యాపలకుంట చెరువులో పంతులుపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల ఆదిరెడ్డి మోఖలో ఉంటే తుమ్మలకుంట సర్వే నంబర్‌తో పట్టా చేశారని తెలిపారు. అక్రమాలకు పాల్పడి పట్టా చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటూ అక్రమ పట్టాను రద్దు చేయాలని కోరారు. లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజబోస్, కొత్తపల్లి రవి, గువ్వ నాగరాజు, వేముల నారాయణ, వేముల వెంకుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం జెడ్పీ పాఠశాలలో1997-1998 సంవత్సరంలో టెన్త్ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఈ మేరకు అప్పటి గురువులను సన్మానించడమే కాకుండా వారితో ఉన్న అనుబంధాన్ని, తమ మధ్య స్నేహాన్ని వారు నెమరువేసుకున్నారు. రిటైర్డ్ హెచ్‌ఎం నర్సింహారెడ్డి, పూర్వ విద్యార్థులు కొక్కొండ శ్రీకాంత్, కట్కూరి సూరయ్య, సందీప్, రామ్, హరి, అనిత, లావణ్య,రాజ్‌కుమార్, ఎలిగేటి కోటి, తదితరులు పాల్గొన్నారు.

‘షరతులు లేకుండా ధాన్యం కొనాలి’

వరంగల్ (పర్వతగిరి) : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి షరతులు లేకుండా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని అనంతారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రావు మాట్లాడుతూ.. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి రైతుల ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వదిలేశారని ఆరోపించారు. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, తిరుపతిరావు, దేవేందర్, మేకిరి భిక్షపతి, సాంబరాజు, యాట రాజు, కొడిగాని జితేందర్, మిట్టపల్లి నాగార్జున, ఎండి.పాషా, కారింగుల రాము, తదితరులు పాల్గొన్నారు.



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న దేవేందర్‌రావు

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

రాయపర్తి : తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంతోపాటు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎంసీపీఐ(యు) జిల్లా నాయకుడు గుగులోత్ అరుణ్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం తడిసిన ధాన్యాన్ని పరిశీలించి ఎకరాకు రూ.50వేల పరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కాగిత వెంకన్న, బురుక యాకయ్య, ఆరెల్లి ఎల్లయ్య, లక్‌పతి, భిక్షపతి, గొల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



గ్రామ సభలో మాట్లాడుతున్న యమునారెడ్డి

నెక్కొండ : గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నెక్కొండ సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి అన్నారు. సోమవారం జీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ.. శ్మశాన వాటికలకు వెళ్లేందుకు సీసీ రోడ్డు సౌకర్యం కల్పించడంతోపాటు పలు అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. అలాగే అంగడి (సంత) స్థలం అన్యాక్రాంతం కాకుండా హద్దులు ఏర్పాటు చేసి, ప్రహరీ నిర్మించేందుకు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. నందమూరినగర్ కాలనీ వరద నీట మునుగుతున్న నేపథ్యంలో మురుగు కాల్వ నిర్మాణానికి ప్రతిపాదనలు గతంలో పంపామని, త్వర్లో నిర్మాణ పనులు చేపడుతామని ఆమె చెప్పారు. అభివృద్ధి పనులకు గ్రామ సభలో పలు తీర్మానాలు చేశామన్నారు. సభలో ఈఓ సదానందం, ఏపీఎం శ్రీనివాస్, ఏఎన్‌ఎం సుజాత, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో ఆగమాగం



సంగెం: తడిసిన మొక్కజొన్నలు, పసుపు పంట



రోడ్లపై ధాన్యం ఆరబెట్టిన రైతులు



రాయపర్తి: మార్కెట్‌లో..

సంగెం : వడగళ్ల వానలు, అకాల వర్షాలు అన్నదాతలను ఆగమాగం చేస్తున్నాయి. మార్చిలో కురిసిన ఈదురుగాలులు, వడగళ్ల వానకు మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయారు. ధాన్యం, మొక్కజొన్న, పసుపు, నువ్వులు తదితర యాసంగి పంటలు చేతికి వచ్చే సమయంలో కురుస్తున్న అకాల వర్షాలకు చేలల్లో కంకులు, కల్లాల్లో పసుపు, వరి ధాన్యం తడిసి ముద్దయ్యాయి.

వరంగల్(పర్వతగిరి) : అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమాగం అవుతున్నారు. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి రైతులు ఇక్కట్లు పడ్డారు. దీంతో సోమవారం తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు నానా తంటాలుపడుతున్నారు. రోడ్లపై, పంట చేలు, ఎక్కడ స్థలం దొరికితే అక్కడ ధాన్యాన్ని ఆరబెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారు.